జనగామలోని కలెక్టరేట్‌లో జరుగుతున్న సభా వేదిక ఏర్పాట్లు

రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

- నేడు కలెక్టరేట్‌లో జాతీయ పతాకం ఆవిష్కరణ
- అతిథిగా హాజరుకానున్నప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

జనగామ చౌరస్తా, జూన్ 1 : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు కలెక్టరేట్‌లో ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కలెక్టరేట్‌లో సోమవారం ఉదయం 9.45 గంటలకు జరిగే వేడుకలకు ముఖ్య అతిథిగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య హాజరై తెలంగాణ అమరవీరుల స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారని తెలిపారు. 10 నుంచి 10.10 గంటల వరకు జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తారని పేర్కొన్నారు. 10.10 నుంచి 10.30 గంటల వరకు జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు వినిపిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన బాల బాలికలతో తెలంగాణ రాష్ట్ర సాధనను స్ఫురింపజేసే సాంస్కృతిక కార్యక్రమాలు, బహుమతుల ప్రదానం ఉంటుందని తెలిపారు. ముఖ్య అతిథి చేతుల మీదుగా 30 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ల సందర్శన ఉంటుందన్నారు. వేడుకల అనంతరం అధికారులు, మీడియా ప్రతినిధులతో కలెక్టర్ రిజ్వాన్ బాషా తేనేటి విందులో పాల్గొంటారని తెలిపారు.

బాధితురాలికి రూ.2.5 లక్షల ఎల్‌వోసీ అందజేత

బచ్చన్నపేట, జూన్ 1: మండల కేంద్రానికి చెందిన రాంపల్లి నాగలక్ష్మి బ్రెయిన్ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా వైద్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్‌లో రూ. 2.5 లక్షలు మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన ఎల్‌వోసీని కాంగ్రెస్ నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో మంజూరు చేయించారు. ఈ నేపథ్యంలో ఎల్‌వోసీని కిరణ్‌కుమార్ ఆదివారం బాధితురాలు నాగలక్ష్మికి అందజేశారు.

వైద్యశిబిరంలో మాట్లాడుతున్న లయన్స్‌క్లబ్ బాధ్యులు

సామాజిక సేవలో లయన్స్‌క్లబ్ ముందంజ

బచ్చన్నపేట, జూన్ 1: గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద కుటుంబాలకు విద్య, వైద్య సౌకర్యాలు కల్పించడంలో లయన్స్‌క్లబ్‌లు ముందు వరుసలో ఉన్నాయని లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. సతీశ్‌రెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవే లక్ష్యంగా లయన్స్‌క్లబ్ పనిచేస్తుందని అన్నారు. ఈ శిబిరానికి 500 మంది రోగులు వివిధ జబ్బులపై వైద్య పరీక్షలు చేయించుకోగా ఉచితంగా మందులు అందజేశారు. శిబిరాన్ని లయన్స్‌క్లబ్ ప్రతినిధులు ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, మల్లవరం వెంకటేశ్వరరెడ్డి, రామిని మదన్‌కుమార్, కొయ్యడ శ్రీనివాస్, ముసిని రాజుగౌడ్, మేకల రంగారెడ్డి వివాహ వార్షికోత్సవాలు, జన్మదిన వేడుకల సందర్భంగా వారి సౌజన్యంతో పలు కార్యక్రమాలు నిర్వహించామని సతీశ్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యవర్గ సభ్యులురాజు, గోపాల్ రెడ్డి, శ్రీధర్, శ్రీనివాస్, రాజేశ్వర్, ఫిరోజ్ పాల్గొన్నారు

నేటి ప్రజావాణి రద్దు

జనగామ చౌరస్తా, జూన్ 1 : రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే 'ప్రజా వాణి'ని రద్దు చేసినట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే సోమవారం యథావిధిగా ప్రజా వాణి కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు దీనిని గమనించి అధికారులకు సహకరించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా సూచించారు.

పాము కాటుతో వ్యక్తి మృతి

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 1 : పాము కాటుతో ఒక రు మృతి చెందిన ఘటన మండలంలోని విశ్వనాథపురంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వనాథపురానికి చెందిన గుర్రపు ఎల్లయ్య (54) శనివారం వ్యవసాయ బావి వద్ద పశువుల మేత కోసం గడ్డి తీస్తుండగా పాము కాటు వేసింది.. ఎల్లయ్యను వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, ఇద్దరు కూతుళ్లున్నారని స్థానికులు తెలిపారు.

ఎడ్లబండి బోల్తాపడి వ్యక్తి మృతి

పాలకుర్తి, జూన్ 1 : మండలంలోని కొండాపురం శివారు పెద్దతండా(కే)కు చెందిన లావుడ్యా వెంకన్న(48)పై ఎడ్ల బండి పడి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకన్న ఆదివారం ఎడ్లబండితో మట్టి తోలుతుండగా ప్రమాదవశాత్తు బోల్తాపడింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమాలున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★Hnk గోపాలపూర్ భద్రకాళి కాలనీ రోడ్ నెంబర్ 2 లో ఈస్ట్ ఫేసింగ్ 300 స్క్వేర్ యార్డ్స్ 30 ఫీట్ల రోడ్డు మంచి వాస్తు క్లియర్ టైటిల్ గల ప్లాటు అమ్మబడును No Brokers cont : 8790501225 and 99499 12347.
NTW-337079

WANTED
★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-325336

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

పేదలకందని 'ఇందిరమ్మ' ఇండ్లు

- అధికార పార్టీ కార్యకర్తలకే తొలి జాబితాలో మంజూరు
- నిరుపేదలకు ఇండ్లు మంజూరు కాని వైనంపై పలువురి ఆవేదన

లింగాలఘనపురం. జూన్ 1 : నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరులో ప్రాధాన్యమిస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని కాంగ్రెస్ సర్కారు విస్మరించింది. అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలకే ఇండ్ల మంజూరులో ప్రాధాన్యమివ్వడంతో పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ప్రజాపాలన కార్యక్రమంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్ల కోసం సర్కారు దరఖాస్తులు స్వీకరించింది. దీంతో ప్రతి గ్రామంలో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు అందాయి. దీనిపై సంబంధిత అధికారులు విచారణ జరిపి మండలంలోని ఒక్కో గ్రామంలో 120 నుంచి 170 మంది లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు కోసం జాబితాను ప్రకటించారు. ఐదేళ్లలో విడుతల వారీగా ప్రాధాన్యతా క్రమంలో ఇళ్లను మంజూరు చేస్తామని సర్కారు ప్రకటించింది. ఇందులో భాగంగా గ్రామా ల్లో ఆందిరమ్మ కమిటీలను ప్రకటించింది. సొంత స్థలం ఉన్న వారికి మొదటి విడుతలో ఇల్లు మంజూ రు చేస్తామన్నారు. అయితే ఇందిరమ్మ కమిటీలోని సభ్యులు వారి అనుచరులకే ఇళ్లను మంజూరు చేస్తూ జాబితాను ప్రకటించారు. ఎమ్మెల్యేలదే తుది తీర్పు కావడంతో పంచాయతీ కార్యదర్శులు ప్రేక్షక పాత్ర వహించాల్సి వచ్చిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

లింగాలఘనపురంలో కూలిపోయి శిథిలావస్థలో ఉన్న నిరుపేద గంగదేవి నర్సింహులుకు చెందిన ఇల్లు

కిరాయి ఇంట్లో ఉంటున్న నర్సింహులు కుటుంబం

కిరాయి ఇంట్లో ఉన్నా మంజూరవని ఇల్లు..

లింగాలఘనపురంలో గంగదేవి నర్సింహులుకు చెందిన ఇల్లు కూలిపోయి శిథిలావస్థకు చేరింది. దీంతో నర్సింహులు ఇదే గ్రామంలో కిరాయి ఇంట్లో ఉంటున్నాడు. గీత వృత్తితో కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇతడికి ఇద్దరు తమ్ముళ్లున్నారు. వీరు ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోగా గ్రామసభలో వీరి పేర్లు ప్రకటించారు. కానీ మొదటి విడుత జాబితాలో గంగదేవి నర్సింహులు పేరు రాలేదు. ఇళ్ల మంజూరు లిస్టులో కాంగ్రెస్ కార్యకర్తలు పేర్లు ఉండడంతో స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామసభకు భిన్నంగా జాబితా..

సొంత స్థలం ఉన్న వారికి ఇళ్ల మంజూరులో ప్రాధాన్యమిస్తామని అధికారులు చెప్పారు. గ్రామసభలోనూ నాపేరు ప్రకటించారు. మా ఇల్లు శిథిలావస్థలో ఉంది. దీంతో కిరాయి ఇంట్లో నివాసం ఉంటున్నాం. నాకు ఇల్లు మంజూరు కాలేదు. పేదలకు ప్రాధాన్యం ఇవ్వలేదు. దీనిపై అధికారులు ఆలోచించాలి.

–గంగదేవి రేణుక, లింగాలఘనపురం

కడియం మాటలకు చేతలకు పొంతనేది..

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాటలకు, చేతలకు పొంతన లేదనడానికి నిదర్శనమే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితా. గ్రామ సభల్లో తమది పారదర్శక ప్రభుత్వమని చెబుతారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులకు పథకాలను మంజూరు చేయం. పైరవీలకు తావులేదని చెప్పారు. లింగాలఘనపురంలో ఇల్లు కూలి, కిరాయి ఇంట్లో ఉంటున్న వ్యక్తికి ఇల్లు మంజూరు గాకుండా అదే గ్రామానికి చెందిన జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్‌కు ఎలా మంజూరు చేశారో ప్రజలకు ఎమ్మెల్యే కడియం వివరించాలి. –చౌదరపెల్లి శేఖర్, మాజీ వైస్ ఎంపీపీ

మండలానికి 370 ఇళ్లు మంజూరు

మండలంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల లిస్టును ప్రకటించాం. ఇల్లు కట్టుకునే స్థలం ఉన్న వారికి ప్రాధాన్యతా క్రమంలో ఇళ్లను మంజూరు చేస్తున్నాం. మండలంలో మొదటి విడుతలో 370 ఇళ్లు మంజూరయ్యాయి. దశలవారీగా మిగిలిన వారికి కూడా కేటాయిస్తారు.

–జలేంధర్‌రెడ్డి, ఎంపీడీవో

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు : బీఆర్ఎస్

దేవరుప్పుల, జూన్ 10: పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుల రౌడీయిజానికి ప్రజలు గుణపాఠం చెబుతారని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ విగ్రహాల పేర రాజకీయాలు చేయడాన్ని అందరూ గమనిస్తున్నాని, స్థానిక సంస్థ ఎన్నికల్లో వారికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షకార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలోనే పార్టీ ఖర్చు పెట్టి నిర్మించిన విగ్రహాలను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించాలని చూడడం, దానికి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయడం వింతగా ఉందన్నారు. కామారెడ్డిగూడెంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రారంభించనీయకుండా కాంగ్రెస్ నేతల మాటలు విని పోలీసులు, అధికారులు అడ్డుకుంటున్నారని తెలిపారు. దేవరుప్పుల మండల కేంద్రంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి సొంతంగా రూ.10 లక్షలు వెచ్చించి అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారని వివరించారు. అయితే అంబేద్కర్ జయంతి రోజున విగ్రహాన్ని ఆవిష్కరింపనీయకుండా ప్రొటోకాల్ పేర ఎమ్మెల్యేను పిలవాలని పోలీసులతో అడ్డుకున్నారని విమర్శించారు. తాజాగా పాలకుర్తిలో బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి గద్దెను కాంగ్రెస్ నాయకులు ఆక్రమించుకోగా, దానికి పోలీసులు రక్షణ కవచంగా నిలవడం ఎంత వరకు సమంజసమన్నారు. కాంగ్రెస్ నాయకులు రౌడీల్లా వ్యవహరిస్తూ బీఆర్ఎస్ నాయకులపై దాడులు చేస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నాయకులపైనే కేసులు పెట్టడం పోలీసులకు తగదన్నారు. దీనిని ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బస్వ మల్లేశ్, జోగు సోమనర్సయ్య, కారుపోతుల భిక్షపతి,అనంతోజు కృష్ణమూర్తి పాల్గొన్నారు

నేడు బీఆర్ఎస్ నేతృత్వంలో రాష్ట్ర అవతరణ వేడుకలు

దేవరుప్పుల/తరిగొప్పుల, జూన్ 1: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం ఉదయం 8 గంటలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం జెండావిష్కరణ, మిఠాయిల పంపిణీ అనంతరం వేడుకలు నిర్వహించనున్నట్లు దయాకర్ తెలిపారు. ఇదిలా ఉండగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు తరిగొప్పులలో రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు అంకం రా జారాం తెలిపారు. దీని ఆయా మండలాల్లోని బీఆర్ఎస్ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

రేపు కంచనపల్లిలో ఉచిత వైద్య శిబిరం

రఘునాథపల్లి, జూన్ 1: మండలంలోని కంచనపల్లిలో ఈనెల 3వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కందుకూరి ప్రభాకర్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పుట్టిన రోజును పురస్కరించుకుని మంగళవారం ఉదయం 9.30 గంటలకు మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం ప్రారంభవుతుందన్నారు. సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే శిబిరంలో ఉచితంగా మందులు అందిస్తారని ప్రభాకర్ తెలిపారు. అవసరమైన వారికి ఆపరేషన్ చేసేలా ఏర్పాట్లు చేశామన్నారు.

పోలీసులకు సేవా పతకాలు

సుబేదారి, జూన్ 1 : రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో పనిచేస్తున్న 12మంది పోలీసు అధికారులను సేవా పతకాలకు జిల్లా అధికార యంత్రాంగం ఎంపిక చేసింది. హనుమకొండ ఏఎస్సై ఏ రఘురెడ్డికి ఉత్తమ సేవా పతకం, వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, సీసీఆర్‌బీలో పనిచేస్తున్న ఎస్సై జే విల్‌సన్, సుబేదారి ఏఎస్సై పీ ప్రభాకర్‌రెడ్డి, ఆర్ఎస్సైలు ఎండీ మెక్బాల్ పాషా, ఎం రామ్‌ధన్, కాజీపేట ఏఎస్సై వీ చంద్రమౌళి, ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ బుస్సు భీమయ్య, కానిస్టేబుళ్లు బీ రమేశ్, కే తిరుపతిగౌడ్‌కు పతకాలు దక్కాయి.

పాలకుర్తి నియోజకవర్గంలో అత్తాకోడళ్ల రౌడీరాజ్యం

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ

కొడకండ్ల, జూన్ 1 : పాలకుర్తి నియోజకవర్గంలో అత్తాకోడళ్ల రౌడీ రాజ్యం నడుస్తున్నదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ అన్నారు. పాలకుర్తిలో బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి గద్దెను కాంగ్రెస్ నాయకులు ఆక్రమించుకుని దౌర్జన్యం చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం మండల కేంద్రంలో వారు నిరసన తెలిపారు. దీంతో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి ఠాణాకు తరలించారు. దీనిని ఖండిస్తూ వారు విలేకరులతో మాట్లాడారు. పాలకుర్తిలో రాత్రికి రాత్రి కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన గద్దెను పోలీసుల అండదండలతో ఆక్రమించుకున్నారని విమర్శించారు. దీనిని అడ్డుకున్న బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ శ్రేణులు దాడులకు పాల్పడ్డారని తెలిపారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జినని చెప్పుకునే ఎన్నారై ఝాన్సీరెడ్డి పోలీస్ స్టేషన్‌లో కుర్చోని పోలీసులకు తప్పుడు ఫిర్యాదులు చేశారన్నారు. పోలీస్ స్టేషన్‌ను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా వాడుకుంటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ గద్దెను కాంగ్రెస్ నాయకులు ఆక్రమించుకుని విగ్రహం ఏర్పాటు చేస్తున్నా పోలీసులు పట్టించుకోలేదని వారు వివరించారు. ఎమ్మెల్యే యశస్విరెడ్డి, ఆమె అత్త ఝాన్సీరెడ్డి పాలకుర్తిలో రౌడీ రాజకీయం చేస్తున్నారని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా చూడాల్సిన పోలీస్ యంత్రాంగం అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని వారు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జీసీసీ మాజీ చైర్మన్ అభిమాన్ గాంధీనాయక్, కొడకండ్ల మార్కెట్ మాజీ చైర్మన్ పేరం రాము, నియోజకవర్గ సోషల్‌మీడియా కో ఆర్డినేటర్ దేశగాని సతీశ్ పాల్గొన్నారు.

కొడకండ్ల పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

రాయపర్తి : మండలంలోని బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా ఆదివారం పోలీసులు అరెస్ట్ చేశారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠ విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య జరుగుతున్న గొడవల కారణంగా బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో రంగు కుమార్, గారె నర్సయ్య, లేతాకుల రంగారెడ్డి, చందు రామ్‌యాదవ్ ఉన్నారు.

రాయపర్తి పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్‌లోని సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో పూర్వ విద్యార్థులు

పాలకుర్తిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నాడు పాఠాలు బోధించిన గురువులకు ఘన సన్మానం

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 1 : డివిజన్ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో 2003-2004లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. సోషల్ వెల్ఫేర్ కళాశాలలో చదివిన విద్యార్థులు 21ఏళ్ల తర్వాత కలుసుకోవడం సంతోషంగా ఉందని పలువురు పేర్కొన్నారు. పాఠశాలలో తరగతి గదులను పరిశీలించి చిన్న నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. కష్టాల్లో ఉన్న స్నేహితులకు అండగా ఉండాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పొనకంటి సతీశ్, శ్రీను, కార్తీక్, ఉమాకర్, సుధాకర్, గణేశ్, సిరిమల్ల అశోక్, ఎడెల్లి మధు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98లో పదోతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఒకచోట కలుసుకున్నారు. ఒకరినొకరు యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని ఆట పాటలతో సందడి చేశారు. నాటి ఉపాధ్యాయులు మారోజు సోమయ్య, సోమేశ్వర్ రావు, శేషయ్య, మహేందర్‌రెడ్డి, యాదగిరి, బాలమల్లును ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు గంట రవీందర్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఒకచోట కలువడం ఆనందంగా ఉందన్నారు. పుట్టిన ఊరికి, చదివిన బడికి సాయం చేయాలన్నారు. తద్వారా సామాజిక సేవలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సలేంద్ర సోమన్న, ముత్తోజు రాజు, శోభన్‌బాబు, ఇండ్ల సునీత, దీకొండ రాధిక, సురేశ్, కత్తుల శివరాజు, శ్రీనివాస్, ఎండీ బషీర్, బెల్లి యుగేందర్, ఉప్పల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఎరినా స్టేడియం ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాష్ట్ర అవతరణ వేడుకలపై ఎర్రబెల్లి పరిశీలన

అమెరికాలోని డాలస్‌లో ఏర్పాట్లపై నిర్వాహకులకు సూచన

దేవరుప్పుల, జూన్ 1: అమెరికా దేశంలోని డాలస్ కొమెరికా సెంటర్‌లోని డాక్టర్ పెప్పర్ ఎరినా స్టేడియాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరిశీలించారు. ఈ నెల 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంతోపాటు బీఆర్ఎస్ రజతోత్సవ సంబురాల ఏర్పాట్లపై నిర్వాహకులతో మాట్లాడారు. ఈ స్టేడియంలోనే ఎన్నారైలు వేడుకలను నిర్వహించడంగా ఎర్రబెల్లి పలు సూచనలు చేశారు. ముఖ్యఅతిథిగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన ఏర్పాట్లను నిర్వాహకులైన గ్లోబెల్ ఎన్నారై సెల్ ప్రతినిధులకు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ వేడుకలకు ఆరు వేల మందికి పైగా వస్తారని తెలిపారు. దీనికి తగినట్లు సభ ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు.

ఘనంగా ప్రజాకవి జీవై గిరి వర్ధంతి

జీవైగిరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కవులు

జనగామ చౌరస్తా, జూన్ 1 : ప్రజాకవి జీవై గిరి 21వ వర్ధంతిని ఆదివారం జిల్లా కేంద్రంలో జీవై గిరి ఫౌండేషన్ చైర్మెన్ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక గబ్బెట గోపాల్‌రెడ్డి భవనంలో జీవై గిరి చిత్రపటానికి కవులు, కళాకారులు పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవులు, కళాకారులకు అభ్యుదయ, సామాజిక చైతన్య పాటలు, కవితల రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ ఐదు దశాబ్దాల క్రితం జీవై గిరి రాసిన మారాలి మన సమాజం, ఓ వయసు పోరగా, రాబోయే రోజుల్లో అనే పాటలు నేటి పరిస్థితులకు అద్దం పడుతున్నాయని తెలిపారు. పోటీల్లో ప్రథమ బహుమతి మచ్చ రేష్మా, ద్వితీయ, గుండె కనకయ్య, తృతీయ బహుమతి బీ శివుడు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులు కొలిపాక బాలయ్య, కడకంచి పాపయ్య, సాంబరాజు యాదగిరి, రేలా విజయ్, పానుగంటి రామమూర్తి, లగిశెట్టి ప్రభాకర్, పెట్లోజు సోమేశ్వరాచారి, నక్క సురేశ్, చిలుమోజు సాయి కిరణ్, గడ్డం మనోజ్ కుమార్, రంగరాజు ప్రసాద్, మసురం రాజేంద్ర ప్రసాద్, సీపీఐ నాయకులు ఆది సాయన్న, సొప్పరి సోమయ్య, అయిలయ్య పాల్గొన్నారు.

పసరమడ్ల-పెద్దరాంచర్ల రహదారిపై తేలిన కంకర

కంకర తేలిన రోడ్డుతో వాహనదారుల పాట్లు

జనగామ రూరల్, జూన్ 1 : మండలంలోని పసరమడ్ల-పెద్దరాంచర్ల రహదారి అధ్వానంగా మారింది. రోడ్డుపై కంకర తేలడంతో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డును బాగు చేయాలని సంబంధిత అధికారులకు పలుమార్లు వేడుకున్నా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రోడ్డుపై బీటీ వేసి రాకపోకలు సాగేలా బాగుచేయాలని అధికారులను కోరుతున్నారు.

నేటి నుంచి ఇందిరమ్మ

ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ : కలెక్టర్

జనగామ చౌరస్తా, జూన్ 1 : రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం నుంచి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల